విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 19 ఏప్రిల్ 2025 8 పేజీలు

వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ముస్లిం నేతలు ధ్వజమెత్తారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలో ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో భారీగా శాంతి ర్యాలీ నిర్వహించారు. జామియా మసీదు నుంచి కంభం సెంటరు, పాత బస్టాండు, దోర్నాల బస్టాండు మీదుగా సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించారు. ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ముస్లిం జేఏసీ నాయకులు ముఫ్తి అబ్దుల్ రహమాన్, సీపీఐ, సీపీఎం నాయకులు ర్యాలీలో కేంద్రం తప్పుడు విధానాలు మానుకోవాలని సూచించారు.

– విశాలాంధ్ర, మార్కాపురం

రూటు మార్చిన కలెక్టర్

- ప్రజల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం
- 21న చీరాలలో ప్రజా సమస్య పరిష్కార వేదిక ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో – బాపట్ల : బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి పాలనలో రూటు మార్చి సరికొత్త విధానానికి నాంది పలికారు. ప్రజలు వారి సమస్యలు పరిష్కారం కోసం కలెక్టర్ దగ్గరకు రావటమే కాదు.. కలెక్టర్...ప్రభుత్వ యంత్రాంగం అంతా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోనున్నారు. జిల్లా కలెక్టర్ వెంకటమురళి జిల్లాలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం మార్పుకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 21వ తేదీ సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యాక్రమాన్ని నిర్వహించనున్నారు. పాలనలో కలెక్టర్ వెంకటమురళి తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారంతో పాటు అధికారం యంత్రాంగం పనితీరు ప్రతిభింబించనుంది.

– జిల్లాలోని సూదూర ప్రాంతాల నుంచి ప్రతి సోమవారం సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వచ్చి అర్జీలు ఇచ్చే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. మరోవైపు అర్జీలు పు:నరావృత్తం అవుతున్నాయి. మరికొన్ని సమస్యలు సంతృప్తికర రీతిలో పరిష్కారానికి నోచుకోవటం లేదు. ప్రభుత్వం యంత్రాంగం కూడా స్థానికంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారు. వీటన్నీటికి కలెక్టర్ తీసుకున్న నిర్ణయంతో చెక్ పడనుంది.

– మండల కేంద్రంలో పలుమార్లు అర్జీలు పెట్టుకున్నా సమస్యలు పరిష్కారం కావటం లేదు. దీంతో జిల్లా కేంద్రానికి వచ్చే వారి సంఖ్యలో ప్రతి సోమవారం పెరుగుతుంది. స్థానిక అధికారులు సరిగ్గా పట్టించుకోవటం లేదని కలెక్టర్‌కు విన్నవించుకుందామని జిల్లా కేంద్రానికి నానా ప్రయాసలు పడి వస్తున్నా అర్జీదారులకు కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయంపై సంతృప్తి వ్యక్తంమవుతుంది. దూరాన్ని బట్టి సమస్యలు చెప్పుకోలేని వారు.. సమయం డబ్బు వృదా అవుతాయని రాలేకున్నావారు.. ఎండలు ఎక్కువగా ఉండటంతో ఇబ్బంది పడుతున్న అర్జీదారులు, వృద్దులు, దివ్యాంగులకు కలెక్టర్ తీసుకున్న నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా మారనుంది. కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

నాణ్యత ప్రమాణాలు పెంచి ఉత్తమ బోధన చేస్తాం

- జార్జి కళాశాలకు స్వయం ప్రతిపత్తి
- పశ్చిమ ప్రాంతంలో అటానమస్ పొందిన మొదటి కళాశాల
- మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వెల్లడి

విశాలాంధ్ర–మార్కాపురం : నాణ్యత ప్రమాణాలు ఇంకా మెరుగుపరచి ఉత్తమ బోధన ద్వారా మా విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని జార్జి కళాశాల సాంకేతిక సలహాదారు మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్కాపురం లోని డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) స్వయం ప్రతిపత్తిని కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పశ్చిమ ప్రకాశంలో ఏర్పడిన మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాలగా మిగతా 2 లో ...

అక్రమ రవాణా, నేరాల నియంత్రణే లక్ష్యం

ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర – బాపట్ల : అక్రమ రవాణా,నేర నియంత్రణ లక్ష్యంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది అంతా ఏక కాలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీలు చేశారు. చీరాల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, బస్టాండ్ సెంటర్, పేరాల గేటు వద్ద, ఈపురుపాలెంలో, బాపట్ల పట్టణంలోని చీల్ రోడ్లో జరిగిన వాహన తనిఖీలలో ఎస్పీ స్వయంగా పాల్గొని వాహన తనిఖీలు నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీలు, ఏఆర్ డి.ఎస్.పి, ట్రైనీ డిఎస్పీలతో కలిసి జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలను ఎంచుకొని జిల్లాలోని 31 ప్రదేశాలలో,3799 వాహనాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. వీటిలో సరైన ధ్రువపత్రాలు లేని 136 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు.268 వాహనాలకు చలానాలు విధించారు,మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 14 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం చేశారు.వారిని సంబంధిత కోర్టులో మిగతా 2 లో ...

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే 'పల్లె పడక'

రేపల్లె వైసీపీ సమన్వయకర్త
డాక్టర్ ఈవూరి గణేష్

విశాలాంధ్ర – చెరుకుపల్లి : కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజెక్కించుకున్న తరువాత వారికి మొండి చేయి చూపిస్తుందని రేపల్లె నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. శుక్రవారం చెరుకుపల్లి గ్రామంలో పల్లెపడక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో అలవికాని హామీలను గుప్పించి ప్రజల ఓట్లు దండుకొని అధికార పీఠం ఎక్కిన తొమ్మిది నెలలు సమయం పూర్తిగా వస్తున్నప్పటికీ ఇంతవరకు ఇచ్చిన హామీలను ఒక్కదానిని కూడా సక్రమంగా నెరవేర్చలేదన్నారు. తల్లికి వందనం పేరుతో తల్లులను మోసం చేశారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని మాట తప్పారన్నారు. ఇంటింటికి రూ.1500లు నెలకు ఇస్తానని మొండి చేయి చూపించారన్నారు. గ్యాస్ బండల పేరుతో ప్రజల నెత్తిన అధిక ధరలతో గ్యాస్‌ను పెను భారం చేశారన్నారు.రైతులను ఆదుకుంటామని రైతు భరోసాను 20 వేలకు పెంచుతామని మాట తప్పరన్నారు. ఇలా ఎన్నో తప్పుడు వాగ్దానాలతో ప్రస్తుత పాలన సాగుతుందని ఇదేమని అడిగిన వారిపై కేసులు పెట్టి హింసిస్తున్నారని ఆయన మిగతా 2 లో ...

నూతన రథం నిర్మాణం పనులను ఎమ్మెల్యే వేగేశన పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలో ప్రసిద్ధిగాంచిన సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామికి నూతన రథం నిర్మాణం పనులను నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శుక్రవారం పరిశీలించారు. రథం నిర్మాణం జరుగుతున్న పనుల అడిగి తెలుసుకున్నారు. రథం నిర్మాణంలో జాప్యం లేకుండా రాజీ పడకుండా చేయాలని సూచించారు.

అమ్మవారిని దర్శించుకున్న విజిలెన్స్ డైరెక్టర్

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న బగలాముఖి అమ్మవారి ఆలయాన్ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఎల్.వి రమణమూర్తి దంపతి సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలిత చందోలు శాస్త్రి ఇంటికి వెళ్లి వారి ఆశీస్సులు తీసుకున్నారు. వారికి ఆలయం తరపున వేద ఆశీర్వచనం, అమ్మవారు జ్ఞాపక అందజేసి ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి సత్కరించారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

విశాలాంధ్ర - నిజాంపట్నం : గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం మండలంలోని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రైస్తవులు ఉదయాన్నే వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చిల్లో పాస్టర్లు యేసు క్రీస్తు సందేశాన్ని బోధించారు. సర్వ మానవాళి పాప పరిహారార్థం యేసుక్రీస్తు శిలువలో ప్రాణం పెట్టిన రోజుగా, సమస్త మానవాళికి మంచి చేయాలనే తలంపుతో శిలువ అయిన త్యాగమూర్తి యేసు పరలోక యాత్రను శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే)గా క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకుంటారని చెప్పారు. యేసు క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి అనుసరణీయమన్నారు.

ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మహిళ లకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. మహిళల్లో ఆత్మగౌరవం ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం కూటమి ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలోని వేటపాలెం మండలం ఎంపీడీవో కమ్యూనిటీ హాల్, చీరాల మండలం తోటవారి పాలెం సచివాలయం-2లలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మహిళల్లో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. మహిళలు స్వయం శక్తితో ఉపాధిని సంపాదించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. ఈ అవకా శాలను ఉపయోగించుకొని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్‌రావు, అధికారులు, సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు : మండలంలోని చీరాల నగర్ గ్రామంలో వీర్ల అంకమ్మ తల్లి కొలుపులు సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు : స్థానిక లూథరన్ చర్చి జేజేపేట, విజిలిపేట నూతన చర్చిలలో గుడ్ ఫ్రైడే ప్రార్థన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరుణామయుడైన ఏసు ప్రభువును శిలువ వేసిన గుడ్ ఫ్రైడే రోజు, ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు అని అన్నారు. జీసస్ మహత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశం అని పేర్కొన్నారు. గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

కొమరనేనివారిపాలెంలో చోరీ

విశాలాంధ్ర - పర్చూరు : మండల పరిధిలోని కొమరనేనివారి పాలెం గ్రామంలో గురువారం రాత్రి దొంగతనం చోటుచేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన ఎర్ర వెంకట సుబ్బయ్య ఇంట్లో దొంగతనం జరిగిందని ఎస్సై మాల్యాద్రి తెలిపారు. ఎస్సై అందించిన వివరాల మేరకు ఈ గ్రామంలోని వెంకటసుబ్బయ్య మేనత్త చనిపోవడంతో కుటుంబ సభ్యులతో చూడడానికి వెళ్ళినప్పుడు దొంగతనం చోటుచేసుకుందని తెలిపారు. అతను ఇంట్లోనే బీరువా పగలగొట్టి 10 సవర్ల బంగారము, పెద్ద టీవీ అపహరించి తీసుకువెళ్లినట్లు తెలిపారు. వెంకటసుబ్బ కుటుంబం సభ్యులు గత కొంతకాలంగా చీరాలలో నివాసం ఉంటున్నారని తెలిపారు. పండగలకు, శుభకార్యాలకు వచ్చి పోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మేనత్త చనిపోగా వారి ఇంటి వద్ద ఉన్నప్పుడు దొంగతనం జరిగినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసుకున్నామని ఎస్సై తెలిపారు. దొంగతనం జరిగిన ఇంటిని డిఎస్పి రామాంజనేయులు, జిల్లా నుంచి వచ్చిన క్లూస్ టీం అనవాళ్లు సేకరించింది, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. వేసవికాలంలో దొంగతనాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తూ ఉంటే పోలీస్ స్టేషన్లో లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

'పల్లె పడక'

(మొదటిపేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పల్లె పడక పేరుతో ఓ వినూత్న కార్యక్రమాన్ని శుక్రవారం నుండి నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా ఆ గ్రామంలో ప్రజలను ఓచోట చేర్చి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల మద్దతు పూర్తిగా ఉంటుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి ఒక్క పథకాన్ని నూటికి నూరు శాతం అమలు చేసిన పార్టీ వైసిపి అన్నారు. ప్రస్తుత పాలన చూస్తున్న ప్రజలకు ఈ తొమ్మిది నెలల కాలంలోనే కనువిప్పు కలిగిందన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగిన భారీ మెజారిటీతో వైసిపి విజయం సాధిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గణేష్ చేపట్టిన పల్లె పడక కార్యక్రమం చక్కని ఫలితాన్ని ఇస్తుందన్నారు. కార్యకర్తలు, అభిమానులు అధైర్య పడకుండా సైనికుల పనిచేసే గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. తొలుత గుళ్ళ పల్లి క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీగా మండల పరిధిలోని ఆళ్లవారిపాలెం పంచాయితీ బాప్టిస్ట్‌పాలెం గ్రామానికి చేరుకున్నారు. గ్రామ బూత్ కన్వీనర్ గాలిమోటు రాజశేఖర్ ఏర్పాటుచేసిన సభా ప్రాంగణానికి చేరుకున్నారు. మేళ తాళాలతో పూల వర్షంతో నాయకులకు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ దిండి వెంకటరామిరెడ్డి, నగరం పార్టీ కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ, చెమట బాలాజీ, చిత్రాల ఓబేదు, శేషగిరిరావు పాల్గొన్నారు.

నియంత్రణే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

హాజరుపరచునున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు అడ్డుకట్ట వెయ్యడానికి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు ప్రవేశించకుండా నిరోధించటానికి, నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడానికి ప్రజల్లో భద్రతా భావాన్ని పొందించడానికి, అక్రమ రవాణాను కట్టడి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను, వాహన చట్టాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కారులలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనదారులు సంబంధిత ధ్రువపత్రాలను కలిగి ఉండాలన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కట్టడికి ఇటువంటి ఆకస్మిక తనిఖీలు చేస్తూ ఉంటామని తెలిపారు. జిల్లాలో నేరాలను నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు.

ఉత్తమ బోధన చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

జార్జి కళాశాలకు గుర్తింపు ఉంటే ఇప్పుడు అటానమస్ పొందిన మొదటి కళాశాల కూడా మాదే కావటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కేంద్ర విద్య శాఖ పరిధిలోని యుజిసి జార్జి కళాశాలకు 10 సంవత్సరాల (2025-26 నుంచి 2034-35 వరకు) అటానమస్ స్టేటస్ స్వయం ప్రతిపత్తిని ఇవ్వడంజరిగిందని కలిగి చెప్పారు. ఇప్పటికే కళాశాలకు జేఎన్టీయూ కాకినాడ శాశ్వత అనుబంధం పర్మినెంట్ అఫిలియేషన్ మరియు ఉన్నత ప్రమాణాలకు పర్యవేక్షించే కేంద్ర ప్రభుత్వ సంస్థ నాక్ (బీప్లాజ) ఏ గ్రేడును ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు అటానమస్ (స్వయం ప్రతిపత్తి) కల్పించడం ద్వారా కళాశాల సిలబస్ తయారు చేసుకోవడం, నూతన కోర్సులను పెట్టుకోవడానికి, విద్య సంవత్సరపు క్యాలెండర్ ను స్వతంత్రంగా చేసుకోవటానికి మరియు పరీక్షలు నిర్వహణ, మూల్యాంకనము, రిజల్ట్స్ డిక్లేర్ చేయడానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని తద్వారా విద్యార్థులకు నైపుణ్యత ఉద్యోగ అవకాశాలు పెంచడానికి నూతన వరవడికి శ్రీకారం చుట్టడానికి సహకారం అవుతుందన్నారు. కళాశాల 28 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో మాతో మాకు తోడుగా ఉండి అన్ని విషయాల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తూ ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ అటానమస్ స్టేటస్ ద్వారా మా మీద గురుతర బాధ్యత ఏర్పడిందని, యుజిసి మా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశలో ముందుకు వెళ్లడానికి పునరంకితమవుతున్నామని, ఇప్పటినుంచి ఈ యొక్క నూతన బాధ్యతలలో మీ అందరి సహాయ సహకారాలతో కళాశాల ముందుకు వెళ్లడానికి మీయొక్క చల్లని దీవెనలు కళాశాల అభివృద్ధికి తద్వారా చదువుకుంటున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్.సి హెచ్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య కో ఆర్డనేటర్ డాక్టర్ సయ్యద్ కాసిం, వివిధ విభాగాధిపతులు డాక్టర్ సాధు నాయక్, ఆది సత్యనారాయణ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ కే డానియల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లింల ధార్మిక విషయాల్లో కేంద్ర ప్రభుత్వ జోక్యం వద్దు

విశాలాంధ్ర - కనిగిరి: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన వక్ఫ్ బిల్లు సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, ఈ చట్టం చేయడం ద్వారా ముస్లింల ధార్మిక విషయాల్లో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటున్నట్లు ఉంటుందని, లౌకిక రాజ్యాంగ పరిరక్షణకు అందరూ తోడ్పడాలని, ఆర్ఎస్ఎస్ భావజాలంతో మతోన్మాదాన్ని సృష్టించి భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసే ప్రక్రియ మోడీ ప్రభుత్వం చేపట్టిందని ఇందుకు తార్కాణమే వక్ఫ్ బిల్లు సవరణ చట్టమని అంజుమన్ ఏ ఇస్లామీయ కమిటీ మాజీ కార్యదర్శి సయ్యద్ యాసీన్ అన్నారు. గురువారం స్థానిక షాదీ ఖానాలో జమాయెతే ఉలేమ హింద్, అంజుమన ఏ ఇస్లామీయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాసిన్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత రాజ్యాంగంలోని శ్రామిక, కార్మిక, రైతు, పేద, బడుగు బలహీన వర్గాల అనుకూల చట్టాలను నిర్వీర్యం చేసే క్రమంలో భాగంగా ఒకప్పుడు కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చటం, రైతు వ్యతిరేక విధానాలతో కూడిన మూడు నల్ల చట్టాలను తీసుకురావటం, గతంలో ఎన్ ఆర్ సి పేరుతో హిందూయేతరులను ఈ దేశం నుంచి పారద్రోలటంకోసం ప్రయత్నం చేయటం, అలాగే ముస్లిం ధార్మిక సంస్థకు చెందిన వక్ఫ్ ఆస్తులను అనగా మసీదులు ఈద్గాలు, పీర్ల చావిళ్ల ఖబరస్థాన్లు వాటికి సంబంధించిన భూములు కాంప్లెక్సులు, ఇలా అనేక భవనాలను కట్టడాలను ఇతరులకు కట్ట పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నమే ఈ వక్ఫ్ సవరణ చట్టం అన్నారు. ముఫ్తి అర్షద్ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులన్నీ ఇస్లాం ధార్మిక కార్యక్రమాలకు, పేద ప్రజలకు మాత్రమే అందించాలని వారి వారి సంక్షేమం కోసం మాత్రమే ఈ నిధులు ఉపయోగించాలని అలాకాకుండా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నించటం ఇది ఎంత మాత్రం హర్షనీయం కాదని ఆయన అన్నారు. ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ ఆస్తుల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవటమే కాక అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నించటం ముస్లిమేతరులను కమిటీలో తీసుకోవడం ఇది ఎంత మాత్రం సమంజసం కాదని అంజుమన్ ఇస్లామీయ కమిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్ హుసేని అన్నారు. మౌలానా ఖాసీం మాట్లాడుతూ లౌకిక ,ప్రజాస్వామ్య వాదులందరూ మత స్వేచ్ఛను కాపాడేందుకు అన్ని మతాల సమానత్వాన్ని కాపాడేందుకు జరిగే ఈ భారీ ర్యాలీలో మేధావులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ఇస్లామీయ కమిటీ మాజీ అధ్యక్షులు రోషన్జుందాని, మౌలానా యునెస్ మౌలానా సద్దాం, మౌలానా యాకోబ్, తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో టోకెన్లు పంచిన 'దారపనేని'

విశాలాంధ్ర - కనిగిరి: ఈనెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా నెల్లూరు జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐ దారపనేని ప్రసాద్ శుక్రవారం స్థానిక అన్న కాంటీన్‌లో 350 భోజన టోకెన్లను క్యాంటీన్‌కి ఇచ్చేసిన పేద ప్రజలకు ఉచితంగా అందజేసి చంద్రబాబుపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి తీర్చాలన్న ఆయన ఆలోచనకు రూపమే ఈ అన్నా క్యాంటీన్ అని అన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి ఇక్కడ చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారు అలాగే కూలి పనులకు వచ్చినవారు బయట హోటల్స్‌లో భోజనం చేయాలంటే వారి కూలి మొత్తం వెచ్చించాల్సి ఉంటుంది. అలాంటి తరుణంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీరందరినీ దృష్టిలో ఉంచుకొని ఐదు రూపాయలకే భోజనాన్ని అందించే బృహత్తరమైన పథకం అన్న క్యాంటీన్లను నిర్మించడం జరిగిందన్నారు. ఈ అన్న క్యాంటీన్లలో ఐదు రూపాయలకు ఎంతోమంది పేదల ఆకలి తీరుతుందన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన 'మండవ'

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు కర్నూల్ రోడ్ బైపాస్ సెంటర్లో భైరవి ఫౌండేషన్ సహకారంతో సూర్య శ్రీ చారి టాబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం వేసవికాలంలో దాహార్తి తీసుకోవడానికి బాగా ఉపయోగపడుతుంది అన్నారు. ఈ ఏరియాలో ఉన్న దినసరి కూలీలు, బాటసారులు ఈ మజ్జిగ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షహనాజ్ సెక్రెటరీ ఎస్కే సర్దార్ భాష, గౌరవ సలహాదారులు మండవ సుబ్బారావు,నల్లూరి శ్రీరాములు, జనసేవ శ్రీనివాసులు, మేడిశెట్టి సుబ్బారావు, గొల్లపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

అత్తింటి నుంచి ప్రాణహాని

మండవ అపర్ణ

విశాలాంధ్ర -ఒంగోలు : తన భర్త, అత్త కుటుంబం నుండి రక్షణ కల్పించాలని మండువవారి పాలెం గ్రామానికి చెందిన మండువ అపర్ణ కోరారు. ఒంగోలులోని మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అపర్ణ మాట్లాడుతూ మండువవారిపాలెం గ్రామానికి చెందిన మండవ రామకృష్ణ అనే వ్యక్తితో మూడేళ్ల క్రితం తన వివాహం జరిగిందన్నారు. తన భర్త మానసికంగా సరైన వ్యక్తి కాదని, తన భర్త పెదనాన్న మండవ రామ్మోహన్రావు మాటలు వింటూ తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త తరపు ఆస్తి కోసం తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ భార్య భర్తలకు కాకుండా గొడవలు సృష్టించి రెండు పర్యాయాలు తనపై దాడి చేశారని తెలిపారు. అయినా గాని తన భర్తతో సహజీవనం సాగించటానికి మొండిగా ప్రయత్నాలు చేస్తున్న తనపై తన తండ్రి, తల్లిపై దాడి చేసి గాయపరిచారని అన్నారు. జరిగిన ఘటనలపై తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్ కట్టినా కూడా వారిని ఇంతవరకు బైండ్ ఓవర్ చేయలేదని,ఎస్పీ గ్రీవెన్స్‌లో కూడా ఫిర్యాదు ఇచ్చినా ఇంతవరకు తమకు న్యాయం జరగలేదని అన్నారు. అత్తవారి కుటుంబంనుండి ప్రాణహాని ఉన్నందున తనకు రక్షణ కల్పించాలని వారిని బైండోవర్ చేయాలని ఆమె కోరింది. మహిళా అభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ మండవ అపర్ణ కు న్యాయం చేసేంతవరకు తాము ముందుండి పోరాడుతామన్నారు. పోలీసులు కచ్చితంగా నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలు కు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సమితి కోశాధికారి బీరం అరుణ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర -వెలిగండ్ల: వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదించడాన్ని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని సిపిఎం నాయకులు రావెళ్ల మాలకొండయ్య అన్నారు. ఈ చట్టం రాజ్యాంగంపై, మైనారిటీల హక్కులపై దాడి చేస్తుందని, దేశ లౌకిక కూర్పును దెబ్బతీస్తూ మతపరంగా చీలికలను పెంచుతున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వము, బిజెపికి మద్దతిస్తున్న ప్రభుత్వాలు పునర్ ఆలోచించాలని, శుక్రవారం వెలిగండ్ల బస్టాండ్ సెంటర్, మండల పరిధిలో వివిధ గ్రామాలలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు అంశాలపై ముద్రించిన ప్రజాశక్తి ప్రత్యేక సంచిక కాపీలను పంపిణీ చేస్తు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముస్లిం మైనార్టీలకు మద్దతుగా ప్రజలు పెద్ద ఎత్తున సట్టా సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు.

ఆటో డ్రైవర్లు, కూలీలకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర -పొన్నలూరు : మండలంలోని వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని స్థానిక ఎస్సై అనుక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పొన్నలూరు గ్రామంలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించరాదని నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మోటార్ వెహికల్ నిబంధనలను అతిక్రమించి వాహనం నడుపుతున్న వారికి జరిమానాలు విధించి వెంటనే అంతర్జాలం ద్వారా ఆ జరిమానాలు వాహనదారులచేత చెల్లింపజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాలతో వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని వాహనదారులను హెచ్చరించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా ఆటో డ్రైవర్లు క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ఎ గడువు దాటిన తర్వాత కూడా చెల్లించనప్పటికీ ఆ వాహనం పోలీసుల తనిఖీలలో పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేసి జప్తు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

21న ఏపీ మోడల్ స్కూల్‌కు ప్రవేశ పరీక్ష



విశాలాంధ్ర - కనిగిరి: ఈనెల 21వ తేదీ స్థానిక ఏపీ మోడల్ స్కూల్ లో ఆరో తరగతిలో చేరే విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి తులసి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం గతంలో 20వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈస్టర్ పండగ కారణంగా ఈనెల 21 సోమవారానికి వాయిదా జరిగిందని ఐదవ తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతిలోకి ప్రవేశించే విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ లో అప్లికేషన్ చేసిన వారు ఇంటర్నెట్ నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని హాల్ టికెట్లో ఫోటో లేకపోతే రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తమ వెంట తీసుకురావాలని ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉన్నందున ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆమె తెలిపారు.

సైబర్ నేరగాళ్లతో భద్రం

- అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి
- పీసీపల్లి ఎస్సై జి.కోటయ్య

విశాలాంధ్ర - పీసీపల్లి : సైబర్ నేరగాళ్ల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తత కలిగి ఉండాలని పిసిపల్లి ఎస్సై జి.కోటయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం అపరిచిత వ్యక్తులకు స్నేహితులకు బంధువులకు కూడా చెప్పకూడదని దీనివల్ల అనేక కష్టనష్టాలు వచ్చే అవకాశం ఉందని ఫోన్ నెంబర్ పిన్‌నెంబర్ ఏటీఎం పాస్వర్డ్ బ్యాంక్ అకౌంట్ నెంబర్ మెయిల్ ఐడీ పాస్వర్డ్ వంటి వాటిని సెల్‌ఫోన్ ఫేస్‌బుక్‌లో పెట్టకూడదని సెల్‌ఫోన్‌లో మన వ్యక్తిగత సమాచారం అసలు నమోదు చేసుకోవద్దని ఫేస్‌బుక్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ వంటి వాటిల్లో ఫోన్ నెంబర్ నమోదు చేయాల్సిన అవసరం లేదన్నారు. దీనివల్ల అపరిచిత వ్యక్తులకు మన ఫోన్ నెంబర్ తెలియడం వల్ల ఇతరులకు మన వ్యక్తిగత వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినందున మన గురించిన వివరాలను సైబర్ నేరగాళ్లు తెలుసుకునే అవకాశం ఉంటుంది. సైబర్ నేరాలను అదుపు చేసేందుకు పోలీస్‌శాఖ చర్యలు తీసుకుంటుంది. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలను అదుపు చేసేందుకు అప్పటికే చర్యలు చేపట్టారు. సైబర్ నేరాలకు పాల్పడే వారికి చెక్ పెట్టేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. సైబర్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేయడానికి డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

నజ్మాను అభినందించిన 'దద్దాల'

విశాలాంధ్ర - కనిగిరి: మున్సిపాలిటీకి చెందిన షేక్ మహమ్మద్ కుమార్తె షేక్ నజ్మా స్థానిక విజేత జూనియర్ కాలేజీలో సీనియర్ ఇంటర్ బైపిసిలో 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్, అలాగే రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించిన సందర్భంగా కనిగిరి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విద్యార్థిని నజ్మాను అభినందించి మిఠాయి తినిపించారు. అనంతరం ఘనంగా సన్మానించి రూ.10 వేలు పారితోషికం అందించారు. ఇంచార్జి దద్దాల నారాయణ మాట్లాడుతూ ఇలాగే కృషి, పట్టుదలతో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, రాష్ట్ర వాలంటీర్ విభాగం జనరల్ సెక్రటరీ ఆవుల భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కటికల వెంకటరత్నం, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ సైకం ఏడుకొండలు రెడ్డి, గోనా జేమ్స్, తాతపూడి నాని, గంజి రవీంద్రరెడ్డి, షేక్ ఖాజా, పోతిరెడ్డి రమణారెడ్డి పాల్గొని నజ్మాకు అభినందనలు తెలియజేశారు.

గరిమన పంటలో 21 నుంచి ఎన్టీఆర్ ఓపెన్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర -కొనకనమిట్ల : మండలంలోని గరిమెలపెంట గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో దాతలు టిడిపి నాయకుల సహకారంతో ఈనెల 21వ తేదీ నుంచి ఎన్టీఆర్ ఓపెన్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరుగుతాయని ఆర్గనైజర్ గుంటి నెహెమ్యా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.35000లు రెండో బహుమతి రూ.25000 మూడో బహుమతి రూ.15000 అందజేయడం జరుగుతుందని, ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఉంటుందన్నారు.1000 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి పోటీల్లో పాల్గొనాలన్నారు. బాలు కమిటీ వద్దనే కొనుగోలు చేయాలని తుది నిర్ణయం ఎంపైర్లకు ఉంటుందని ఈ నిబంధనలను పోటీల్లో పాల్గొనే జట్లు పాటించాలన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొట్లగట్టు ఎస్సీ కాలనీలో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.కృష్ణయ్య పర్యవేక్షించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటా తిరిగి నీటి తొట్లలోని డ్రమ్ములను నీటి పాత్రలను పరిశీలించారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఇంటి యజమానులకు తెలియజేశారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ఆవరణలో పనికిరాని టైర్లు, కుండలు, రోళ్ళు తాగి పడేసిన కొబ్బరి బొండాలు ఉంటే తొలగించాలని, జ్వరాలతో బాధపడే వారు ఉంటే ఆశా కార్యకర్తగాని ఏఎన్ఎం గాని తెలియపరచాలని వారికి సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ నారాయణరెడ్డి ,హెల్త్ సూపర్వైజర్ జె వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్త కేతువురా ఆశ కార్యకర్త స్వాతి పాల్గొన్నారు.

1285.75 ఎకరాల్లో పంట నష్టం

జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు

విశాలాంధ్ర -ఒంగోలు టౌన్ : జిల్లాలో గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షానికి టంగుటూరు, సీఎస్ పురం, వెలిగండ్ల, బేస్తవారి పేట, తాళ్లూరు మండలాలో 1285.75 ఎకరాలలో పలు పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచానా వేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి (జెడీఏ) శ్రీనివాస రావు తెలిపారు. అందులో వరి 100 ఎకరాలు, మొక్కజొన్న 705 ఎకరాలు, అలచంద 30 ఎకరాలు, శనగ 497.5 ఎకరాలు ఉన్నట్లు వివరించారు.

కాణిపాకం వరసిద్దుడి సేవలో ఎమ్మెల్యేలు దామచర్ల, పూతలపుట్టు

విశాలాంధ్ర-ఒంగోలు : కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్ దర్శించుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం కాణిపాకం ఆలయం వద్దకు చేరుకున్న దామచర్ల జనార్దన్ రావుకి, పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్ ఆలయ ఏఈవో రవీంద్రబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనంతరం ఆలయ వేద ఆశీర్వాద మండపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించిన తదుపరి , ఆలయ ఏఈవో రవీంద్ర బాబు స్వామి వారి పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నడం జరిగినది.

వేదిక పైకప్పు నిర్మాణానికి రూ.లక్ష వితరణ

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక డిఆర్ఆర్ఎంఎం హై స్కూల్ నందు ఉన్న సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వేదిక పైకప్పు నిర్మాణం కొరకు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు చావలి రమణయ్య లక్ష రూపాయలు వితరణ అందించారు. ఈ సందర్భంగా పాఠశాల యందు పూజా కార్యక్రమం నిర్వహించినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకట్రావు, చావలి రమణయ్య, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, మాజీ అగ్నిమాపక ఆఫీసర్ ఆంజనేయులు, ఈపూరు శివప్రసాద్, అప్పారావు, ఆంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 40 సంవత్సరము నుండి ఈ పాఠశాలలో మరియు మున్సిపల్ పాఠశాల యందు పనిచేస్తూ సేవలందిస్తూ ముందుకు సాగుతున్న నేను ఈ లక్ష రూపాయలు వితరణ ఇవ్వటం చాలా ఆనందంగా ఉందని చావలి వెంకటరమణ అన్నారు.

పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా ఈ వితరణ చేసిన రమణ మాస్టర్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఒక 25 రోజులు లోపు వేదిక పైకప్పు నిర్మాణం పూర్తవుతుందని పూర్తి అయ్యే విధంగా ప్రణాళికను రూపొందించడం జరిగిందని తెలియజేశారు.పాఠశాల పూర్వ విద్యార్థి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా పనిచేసే చేతులు మిన్న అనే సూక్తి కనుగొనంగా రమణ ఈ వితరణ అందించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా పైనం మదు

విశాలాంధ్ర-ఒంగోలు :
కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పైనం మదుబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పైనం మధుబాబు మాట్లాడుతూ నాకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గారికి జిల్లా పిసిసి అధ్యక్షులు షేక్ సైదాకి, కొండేపి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు సతీష్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాకు అధిష్టానం అప్పగించిన బాధ్యతను సద్వినియోగం చేసుకొని జిల్లాలో పార్టీ బలోపేతానికి , పార్టీ పునర్వైభవానికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

'పవిత్ర శుక్రవారం' ప్రార్థనలు

విశాలాంధ్ర -తాళ్లూరు: మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాళ్లూరు, తూర్పుగంగవరం , రమణాల వారి పాలెం, తూర్పుగంగవరం , నాగంబొట్ల పాలెం, లక్కవరం, దోసకాయల పాడు, లింగాల పాడు , బొద్దికూరపాడులతో పాటు పలు గ్రామాలలోని క్రీస్తుకు శిలువ వేయబడిన రోజు న జ్ఞాపకం చేసుకుని ప్రభువుకు నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరు కూడ ప్రభువు ప్రేమ కోసం ఐక్యత సహనం ఓర్పు కలిగి ఉండాలని ఆయా చర్చిలలో దైవ సేవకులు సందేశం ఇచ్చారు.

అపరిచితులతో జాగ్రత్త

విశాలాంధ్ర -తాళ్లూరు:
నివాసాల వద్దకు వచ్చే అపరిచితులతో జాగ్రత్త వహించాని ఎస్సై మల్లిఖార్జున రావు కోరారు. గ్రామాలలో నివాసాల వద్దకు వచ్చి తాము అనాధ ఆశ్రమం నుండి వచ్చామని తగిన సహాయం చేయాలని ఒక మహిళ అడుగుతుందని పూర్తిగా తాళాలు వేసి ఉన్న నివాసాలను గమనించి మరొక వ్యక్తికి సమాచారం ఇస్తుందని చెప్పారు. ఆ వ్యక్తి వచ్చి పూర్తిగా ఆ పరిసరాలు గమనించి తాళాలు వేసి ఉన్న నివాసాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనం చేస్తారని వివరించారు. అటువంటి వ్యక్తులతో చాలా జాగ్రత్తతో ఉండాలని వారి చిత్రాలను విడుదల చేసారు.

చర్చిల్లో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే ఆరాధనలు క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రమైన కొనకనమిట్లలోనిషారోను చర్చిలో పాస్టర్ కోలా రవికుమార్, పెదరాళ్లపాడు బాప్టిస్ట్ చర్చిలో రెవరెండ్ జి కిషోర్ కుమార్, తువ్వపాడు బిలీవర్స్ చర్చిలో పాస్టర్ నాగ ప్రసాద్, సిద్ధవరం బిలీవర్స్ చర్చిలో పాస్టర్ రాజారావు, నాగరాజు కుంట బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్, పెదారికట్ల ఆర్సిఎం చర్చిలో ఫాదర్ గొట్లగట్టు, నాయుడుపేట నాగంపల్లి, చిన్నారి కట్ల తదితర గ్రామాల్లో నీ చర్చిలలో గుడ్ ఫ్రైడే ఆరాధనలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సిలువలో ఏసుప్రభు పలికిన ఏడు సూక్తులను గురించి పాస్టర్లు వివరించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. సిలువే నా చరనాయను రా, ఎంతో దుఃఖాము

పొందితివా నా కొరకెంతో అంటూ మహిళలు ప్రత్యేక పాటలు పాడారు. లేఖనంలు నెరవేరునట్లుగా ఏసుప్రభు సిలువలో మరణం నుండి సర్వ మానవుల పాపముల నుండి రక్షించుట కొరకు సిలువలో బలియాగం మొగుటయ్యే గుడ్ ఫ్రైడే ప్రాముఖ్యమని పాస్టర్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు యువకులు మహిళలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : అగ్ని ప్రమాదాల వల్ల కలిగే నష్టాలు, ప్రమాదాలపై పట్టణంలోని ఆరవపల్లి హెచ్.పీ గ్యాస్ పోవడంలలో,పెట్రోల్ బంకులలో అగ్ని ప్రమాదాలపై అందులో గ్యాస్ గోడౌన్లలో,పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న వర్కర్లకు అగ్నిమాపక శాఖ అధికారి వై.సాంబశివరావు తగు సూచనలు సలహాలు ఇచ్చి,అవగాహన కల్పించారు.రాష్ట్ర విపత్తు స్పందన అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటుజరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐదవ రోజుకు చేరింది.ప్రధాన రహదారులు వద్ద కరపత్రములు పంపిణీ చేస్తూ అగ్నిమాపక సిబ్బంది నీటితో అగ్ని ప్రమాదాలను నివారించే చర్యలుపై అవగాహన కల్పిస్తూ డెమో నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది,స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

ఆశ్రయ వృద్ధాశ్రమానికి బీరువా బహుకరణ

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక ఆశ్రయ వృద్ధాశ్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మేనల్లుడు అయిన ప్రవాసాంధ్రుడు కొమ్మాలపాటి మనోజ్‌కుమార్ జన్మదినం పురస్కరించుకొని రూ.15000 విలువైన బీరువా బహుకరణ చేశారు.తదుపరి 30 మంది వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష,కార్యదర్శులు తోకల కృష్ణమోహన్,కోమటి ఆంజనేయులు,సభ్యులు సత్యనారాయణ, పంబి సదానందరెడ్డి,కోటా శ్రీనివాసరావు,కొల్లా సుబ్బారావు,కారుమూడి సుబ్బారెడ్డి, నాగబైరు శ్రీనివాసరావు,కోడూరి సుబ్రహ్మణ్య చారి,భవనం రాజగోపాల్ రెడ్డి, దొప్పలపూడి శేషుబాబు,ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు మెగా మహాకరుణ శాఖాహార ర్యాలీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాధాకృష్ణ పిరమిడ్ ధ్యానశక్తి కేంద్రం మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద నుండి వేలాది మందితో మెగా మహా కరుణ శాఖాహార ర్యాలీని నిర్వహించనున్నట్లు బాపట్ల జిల్లా పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూమెంట్ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా ఈ భూమి మీద ఏ జీవి హింసింపకూడదని,వాటి బాధ మనకు మన పిల్లలకు మంచిది కాదని,జీవహింస మహా పాపము అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ ర్యాలీ కళ్యాణ మండపం వద్ద నుండి పొన్నపల్లి అగ్రహారంలో గల శ్రీ రామకృష్ణ తపోవనము,వానప్రస్థాశ్రమము వద్దకు చేరుకుంటుందని అక్కడ ఉన్న ఆత్మీయ అతిథులు ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో 108 సంవత్సరాల హిమాలయ యోగి సంత్ సదానందగిరి స్వామి మహరాజ్,పిఎస్ఎస్ఎం ధ్యానరత్న వెలగపూడి లక్ష్మణరావు,సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఆకురాతి శంకర్రావు,శ్రీ దేవేంద్ర మెగా పిరమిడ్ నెక్కిల్లు ధ్యానరత్న అబ్బూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రజలకు జీవన విధానం గురించి వివరిస్తారని ఈ కార్యక్రమంలో ప్రజలు వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రీషన్ మృతి

విశాలాంధ్ర - అద్దంకి : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తగిలి ఎలక్ట్రీషియన్ మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్న కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది.గ్రామానికి చెందిన పులి నెహెమియా (40) ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తుంటాడు.శుక్రవారం ఉదయం విద్యుత్ స్తంభం ఎక్కి సర్వీస్ వైర్ బిగిస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి కిందపడి నెహెమియా అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.సుబ్బరాజు మృతదేహాన్ని పరిశీ లించి గ్రామస్తులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే

విశాలాంధ్ర-కొల్లూరు : గుడ్ ఫ్రైడే పర్వదినోత్సవ వేడుకలు కొల్లూరు మండల పరిధిలో శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. గుడ్ ఫ్రైడే వేడుకలలో భాగంగా మండల పరిధిలోని చర్చిలు క్రైస్తవులతో నిండిపోయాయి. తెల్లవారు జామును మండల పరిధిలోని పలు గ్రామాలలో క్రైస్తవులు స్మశాన వాటికలకు చేరుకొని తమ కుటుంబంలో మృతి చెందిన వ్యక్తుల సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి, పూలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఆయా గ్రామాల్లోని చర్చిలకు పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకొని ప్రార్థనలు నిర్వహించారు.

రేపల్లెలో....

విశాలాంధ్ర - రేపల్లె : పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు అనేక శ్రమలు అనుభవించి శుక్రవారం సిలువపై తన రక్తాన్ని చిందించారని ఏఈఎల్‌సి పాస్టర్ పుట్ట అబ్రహం అన్నారు.గుడ్ ఫ్రైడేని పురస్కరించుకొని పట్టణంలోని ఇసుకపల్లి ఏఈఎల్‌సి చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి.అలాగే హొసన్న మందిర్,ఐఆర్ఎఫ్, ఆర్‌సియం చర్చి,వివిధ పెంతుకోస్తు ప్రార్థన మందిరాలలో క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తూ క్రీస్తును ఆరాధిస్తూ నేటితో ఉపవాస దీక్షలు విరమించారు.ఈ ప్రార్థన కార్యక్రమంలో బిషప్ డాక్టర్ ఇమ్మానియేల్ రెబ్బ,పాస్టర్ కొండముది సామియేల్,పాస్టర్ గార్లపాటి ఇస్సాకు,పాస్టర్ ప్రభాకర్ రావు,పాస్టర్ మత్తయ్య, సంఘ పెద్దలు,క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో....

విశాలాంధ్ర - చెరుకుపల్లి : తాను ప్రేమించే ప్రజల కోసం ఏసుప్రభువు శిలువ యాగమైన రోజును గుడ్ ఫ్రైడేగా ప్రపంచమంతా జరుపుకుంటారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మండలంలోని ప్రార్థన మందిరాలలో ఉదయాన్నే విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.ఆయా మందిరాల పాస్టర్లు ప్రజలకు బైబిల్లోని వాక్యాలను చదివి వినిపించారు.ఏసుప్రభు చూపిన శాంతి, కరుణ,ప్రేమ సాటి ప్రజలపై చూపించాలని వారు తెలిపారు.గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రార్థనా మందిరాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఈ పండుగను పురస్కరించుకొని కొంతకాలంగా ఉపవాస దీక్షలు నిర్వహించేవారు శుక్రవారంతో విరమించారు. గాయకులు ఆలపించిన సుమధుర గీతాలు శ్రోతలను అలరించాయి.

పసుమర్తిపాలెంలో....

విశాలాంధ్ర - అద్దంకి : గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని స్థానిక పసుమర్తిపాలెంలో ఉన్న క్లౌ మెమోరియల్ సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చిలో క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తుకి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.యేసయ్య మానవుల పాపములను విమోచించుటకు తన రక్తమును చిందించి చివరి సందేశం ఇచ్చిన 7 మాటల సూక్తులును క్రైస్తవ సోదరులు ధ్యానం చేశారు. చర్చి ఫాదర్ సిహెచ్ ఏసుబాబు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు 'కోనా' సాయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైసీపీ పిఏసి మెంబర్,మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి దాతృత్వం చాటుకున్నారు.నియోజకవర్గంలోని మురుకుండపాడు గ్రామంలో బెజ్జం శాంతి బాబుకి సంబంధించిన ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో రూ.20000ల ఆర్థిక సహాయం అందజేశాచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న బాధితులకు ఇతర కార్యక్రమాలకు సహాయం చేయడంలో ఎప్పుడు కొనసాగిస్తూనే ఉంటానన్నారు.అనంతరం బాపట్ల మండలం మూలపాలెం గ్రామానికి చెందిన రేగుల గడ్డ వినయ్‌కుమార్ వరి కుప్ప పిడుగుపాటుకు కాలిపోవడంతో అ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట వైసీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గవిని కృష్ణమూర్తి,మూలపాలెం సర్పంచ్ బాలిమేర అనిల్‌కుమార్,కటికల యెహోషువ, ఏడుకొండలు రెడ్డి,పి.గోపి,కొక్కిలిగడ్డ చెంచయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే చొరవతో సిమెంట్ రోడ్ల నిర్మాణం

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో రూ.30 లక్షల నిధులతో నూతనంగా సిమెంట్ రోడ్డును నిర్మించారు.గ్రామ టిడిపి నాయకుడు కర్లపూడి నారాయణస్వామి,జంపని అంకమ్మ, సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపో వటంతో, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.గ్రామంలోని గోరంట్ల శ్రీనివాసా రావు ఇంటి వద్ద నుండి వినాయకుడి గుడి వరకు, పోలేరమ్మ గుడి వద్ద నుండి మరో రెండు సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేశారు. రైతుల ఉపయోగార్థం రూ.2 లక్షలతో పొలాలకు వెళ్లే గ్రావెల్ రోడ్లను ఏర్పాటు చేశారు. ప్రజల నీటి సమస్య పరిష్కరించేందుకు రెండు బోర్లను ఏర్పాటు చేసినట్లు టిడిపి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్లపూడి నారాయణ స్వామి,జంపని అంకమ్మ, కర్లపూడి నాగేశ్వర రావు, యంపారాల పవన్,పోతూరి అశోక్ రంగారావు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

బదిరుల ఆశ్రమ పాఠశాల ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలోని చైతన్య బదిరుల ఆశ్రమ పాఠశాలలో 1వతరగతి నుండి 10వ తరగతులకు విద్యార్థుల ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ పి.సురేంద్రబాబు శుక్రవారం తెలిపారు.వినికిడి లోపం,మాటలు రానీ బుద్ధి మాన్యత కలిగిన దివ్యాంగులు 4నుండి 16 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారికి అడ్మిషన్లు ప్రారంభించినట్లు తెలిపారు. ఉచిత విద్య ఉచిత హాస్టల్ సదు పాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఫీజులు చెల్లించవలసిన పనిలేదన్నారు. వివరాలకు 9290083319,8978923919 నెంబర్లను సంప్రదించాలన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర - అద్దంకి : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని రామ్ నగర్‌లో ఉన్న విఎస్ఎన్ఆర్ భారత్ గ్యాస్ ఎంటర్ప్రైజెస్ గోడౌన్ వద్ద స్థానిక అగ్నిమాపక శాఖ అధికారులు గ్యాస్ సిలిండర్స్ డెలివరీ సిబ్బందికి ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యంగా గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేసేటప్పుడు సిలిండర్లకు ఉన్న సీల్ సక్రమంగా ఉన్నది లేనిది చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి జి. వెంకట్రావు,భారత్ గ్యాస్ ఏజెన్సీస్ ప్రొప్రైటర్ గోరంట్ల బ్రహ్మానాయుడు, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పంబజోడు అందజేత

విశాలాంధ్ర - దాచేపల్లి : శ్రీవీర్ల అంకమ్మ తల్లి దేవస్థానం కొలుపుల తిరునాళ్ళ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయానికి ఉపయోగపడే పంబజోడును భక్తులు చేయించి శుక్రవారం కమిటీ సభ్యులకు అందజేశారు. తుంగ ఉదయకుమార్, తుంగ రాము కలిసి రూ 20 వేలతో తయారు చేయించి ఆలయానికి ఇచ్చారు. దాంతో ఆ ఇద్దరు భక్తులను కమిటీ సభ్యులు అభినందించి సత్కరించారు.

అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్

విశాలాంధ్ర-యడ్లపాడు: అగ్నిమాపక శాఖ వారోత్సవాలలో ఐదో రోజైన శుక్రవారం చిలకలూరిపేట అగ్నిమాపక అధికారి ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొండవీడు వద్ద గల 'జిందాల్ పవర్ ప్లాంట్' నందు యాజమాన్యానికి, సిబ్బందికి కరపత్రాలను పంపిణీ చేసి ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆర్.మాణిక్యరావు, లీడింగ్ ఫైర్ మాన్, ఎస్.వెంకయ్య, పవన్ కుమార్, రాజు, కరీముల్లా పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురంలో ఉన్న 81వ బూత్ ప్రాంతంలో శుక్రవారం టీడీపీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. పార్టీ ఎస్సీ విభాగం సీనియరు నాయకుడు పట్టెపు సుందరరావు ఆధ్వర్యంలో 50 మందికి పైగా వాటిని ఇచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

ప్రపంచానికి శాంతి దూత క్రీస్తు

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ సహా గ్రామీణ మండలం అంతటా శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) వేడుకలను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని చర్చిల్లో పాస్టర్లు ప్రసంగిస్తూ శాంతియుత సమాజం కోసం, మానవ ప్రపంచానికి సన్మార్గ జీవనాన్ని తెలియజేయడం కోసం ఏసుక్రీస్తు శిలువనెక్కి రక్తాన్ని చిందించినట్లు చెప్పారు. త్యాగానికి ప్రతీక అయిన ఆ ఏసు ప్రభువు ప్రపంచ మానవాళి అభ్యుదయానికి ఎంతో దోహద పడినట్లు తెలిపారు. తన శరీరంలోకి మేకులు దించిన సమయంలో కూడా ఆయన శాంతినే ప్రబోధించినట్లు గుర్తు చేశారు. దయ, కరుణ, క్షమాపణ వంటి సద్గుణాలు కలిగిన ఆయన మనకు ఎంతో స్ఫూర్తి దూత అన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర - పిడుగురాళ్ల: అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో చైతన్యం కల్పించేలా పిడుగురాళ్ల అగ్నిమాపక శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం పట్టణంలోని హెచ్.పీ గ్యాస్ కార్యాలయం, శ్రీ వెంకటేశ్వర హెచ్ పి పెట్రోల్ బంకు, జానపాడు గ్రామంలోని సూర్య డెకో ప్రొడక్షన్ ఇండస్ట్రీలో మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల అగ్నిమాపక అధికారి కె. శ్రీనివాసరావు, బి.పేరారెడ్డి, యు.రామవర ప్రసాద్, కె.చంద్రశేఖర్, అగ్ని మాపక సిబ్బంది పి.వి . సుబ్బారావు ఎస్. శ్రీనివాసరెడ్డి, బి.వెంకటేశ్వర్లు నాయక్, కె. రామారావులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర - వినుకొండ : అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభలు తిరుపతి నగరంలో మే నెల 15నుంచి 18వరకు ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల గోడ పత్రికలు శుక్రవారం వినుకొండ శివయ్య భవన్ సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి దారి వేములమరియబాబు మాట్లాడుతూ. అఖిల భారత యువజన సమైక్య 1959 మే 3న ఆవిర్భవించిందని, ఆనాటి నుండి ఈనాటి వరకు ఈ దేశంలో యువతి, యువకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిందని అన్నారు. దేశంలో 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించడంలో ఏఐవైఎఫ్ పోరాటం చేసిందన్నారు. ప్రభుత్వ కార్యాల యాల్లో జరుగుతున్న అవినీతిపై అవినీతి అంతం ఏఐవైఎఫ్ పంతంగా ప్రతిజ్ఞ చేసి ఎన్నో విరోచిత పోరాటాలు చేసిందని, అటువంటి ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు తిరుపతిలో జరు గుతుందని దీనికి వినుకొండ నుంచి యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు భాస్కర్, ప్రసాద్, సుభాని, ఎస్.కె.వలీ, మస్తాన్, చంటి, వెంకటే శ్వర్లు, మల్లికార్జున, గౌస్ పాల్గొన్నారు.

ఆయుష్ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెదకూరపాడు: బెల్లంకొండ మండలం ఆర్‌సీఎం చర్చ్‌లో గుడ్ ఫ్రైడే సందర్భంగా డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు, వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఎండాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, తీసుకోవాల్సిన ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఎండలో బయట తిరిగరాదని, మసాలా, పలావు, వేపుడు చేసిన ఆహారం తీసుకోకూడదని వెల్లడించారు. తెల్లటి కాటన్ దుస్తులు, వదులుగా ఉండే ధరించాలన్నారు. చర్చికి వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వడదెబ్బ నివారణ గురించి, వ్యాధు లకు, వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి ఆయుష్ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాదరావు, పాస్టర్ గద్దపర్తి బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయుష్ మందులను పంపిణీ చేశారు. మేరీ కుమారి గ్రామ పెద్దలు, ఆయుష్ సిబ్బంది భూక్య హనుమంతరావు నాయక్, యోగా టీచర్లు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు...

విశాలాంధ్ర - వినుకొండ : అగ్ని మాపక వారోత్సవాలు సందర్భంగా ఐదవ రోజు వినుకొండ పట్టణం లోని నరసరావుపేట రోడ్డులో గల రిలయన్స్ పెట్రోల్ బంకు నందు సిబ్బందికి సాధారణంగా పెట్రోల్ బంకులలో సంభ వించు ఆయిల్ ఫైర్స్ నుండి ఏ విధంగా బయటపడాలి అనేది అగ్నిమాపక పరికరములైన సి. ఓ 2, డీసీపీ ఎస్టింగ్ విషర్స్ ఉపయోగించి అవగాహన కల్పించారు. పెట్రోల్ బంకులలో పని చేసే ప్రతి ఒక్క సిబ్బంది అగ్నిమాపక పరికరాల యొక్క కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని కేంద్ర అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ అగ్నిమాపక కేంద్ర అధికారి బి. నాగేశ్వరరావు, లీడింగ్ ఫైర్ మాన్ కే. శ్రీనివాసరావు, డ్రైవర్ మరియు ఆపరేటర్స్ ఎస్వి. రమణారెడ్డి, కె. రవికుమార్, ఫైర్ మాన్స్ ఎస్ .కేశవ బాబు, జి. ప్రభాకర్ రెడ్డి, ఎం. కోటేశ్వరరావు, ఎస్.కె .మస్తాన్, ఎం. మల్లికార్జునరావు, హోంగార్డ్స్ జి .రామకృష్ణారావు, పి. భాష ఖాన్, డి.మస్తాన్ వలి ,ఎ. శ్రీను పాల్గొనడం జరిగింది.

రూ.50 లక్షలతో దర్గా అభివృద్ధి

విశాలాంధ్ర - దాచేపల్లి : సమాజాన్ని సన్మార్గంలో నడి పించేందుకు ఎందరో మహానుభావులు మన పుణ్యభూమిలో జన్మించారు. కుల, మతాలతో సంబంధం లేకుండా మానవుల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేందుకు, సామరస్యాన్ని నెలకొల్పేం దుకు వారంతా ప్రేమతత్వాన్ని చాటారు. దాంతో నేటికీ వారిని దైవ స్వరూపులుగా ప్రజలు కొలుస్తున్నారు. అందులో నడికుడిలోని పీరుసాబీ ఒకరు.. ఆమె దర్గాను నడికుడి పారిశ్రామిక వాడకు చెందిన ముగ్గు మిల్లు వ్యాపారి సయ్యద్ సైజ్జాన్ రూ.50 లక్షలకు పైగా వెచ్చించి నిర్మించారు. మరి కొన్ని అభివృద్ధి పనులు కూడా తాజాగా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం దర్గాకు భక్తులు, మహిళలు తొలుత వచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. వారిలో దాచేపల్లికి చెందిన షేక్ పీర్ అహమ్మద్, అఫ్రా సుల్తానా దంపతుల కుమారుడు షేక్ నవాజ్ పీర్ అనే నామకరణంతో పాటు అన్న ప్రాసన చేసి తమ మొక్కును చెల్లించుకున్నారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా నిర్మాణ దాత సయ్యద్ సైజ్జాన్, వీరమళ్ళ రమేష్, మస్తాన్ వలీ, జాకీర్ హుస్సేన్, షేక్ గోల్డ్ జానీబాష, శిలార్, రహిమాన్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

విశాలాంధ్ర - రెంటచింతల: క్రీస్తుకు సిలువ వేసే గుడ్ ఫ్రైడే ప్రార్థనలు మండల వ్యాప్తంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. క్రీస్తును స్తుతిస్తూ సామూహిక ప్రార్థనలు చేశారు. ప్రభువు మానవాళికి ఇచ్చిన సందేశాన్ని పాస్టర్లు చదివి వినిపించారు. లోక రక్షకుడైన క్రీస్తు.. సర్వ మానవపాప విముక్తి కోసం సిలువ మరణం పొందిన రోజును శుభ శుక్రవారంగా పేర్కొంటూ క్రైస్తవ విశ్వాసులందరూ ప్రత్యేక ప్రార్థనలు చేసి కరుణామయుడు సిలువ మోసిన రోజును స్మరించారు. గుడ్ ఫ్రైడే పురస్కరిం చుకుని రెంటచింతలలోని కానుకమాత దేవాలయం, లూథరన్ చర్చిలతో పాటు పలు గ్రామాల్లోని క్రైస్తవ మందిరాలలో విశ్వాసులు ప్రత్యేక ఆరాధనలు చేశారు. మానవులు చేసిన పాపాలను తాను భరిస్తూ సిలువపై ప్రాణాలను అర్పించి త్యాగాన్ని చాటిన ఏసుక్రీస్తును స్తోత్ర గీతాలతో కీర్తిస్తూ సిలువ ధ్యానాన్ని పఠించారు. ఈ సందర్భంగా కానుకమాత దేవాలయం ప్రాంగణంలో క్రీస్తు సిలువ మార్గ దృశ్యా లను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. లూథరన్ చర్చిలో పాస్టర్ దేగల దేవా నంద్, కానుకమాత దేవాలయంలో విచారణ గురువు వై యల్ మర్రెడ్డి గుడ్ ఫ్రైడే ప్రాధాన్యతను వివరించారు. వారు క్రీస్తుకు సిలువ వేసే వృత్తాం తాన్ని వివరిస్తూ ఈ పండుగ దేవునికి మానవుడికి గల ప్రేమ సంబంధాన్ని చాటుతుందన్నారు. దేవుడి మార్గం ఎంచుకోవాలని బైబిల్ వాక్యాలను పఠించారు.

నిఖిల్ ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర - పిడు గురాళ్ల : పట్టణం లోని లూథరన్ చర్చ్‌లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని తనయుడు నిఖిల్ బాబు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఐలాండ్ సెంటర్ లోని క్రీస్తు మందిరంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిఖిల్ బాబుకు చర్చి కమిటీ పెద్దలు ఘన స్వాగతం పలికారు. త్యాగానికి ప్రతి రూపమైన గుడ్ ఫ్రైడే ప్రపంచానికి క్రీస్తు చేసిన త్యాగాలను తెలియజేస్తుందని ఆయన చూపిన శాంతి మార్గం ప్రతిఒక్కరికి ఆదర్శం అని నిఖిల్ బాబు గుర్తు చేశారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు నిఖిల్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం క్రైస్తవ బోధకుల నుంచి ఆశీస్సులు అందుకున్నారు. యార్డ్ చైర్మన్ తురక వీరా స్వామి, పార్టీ నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, పిల్లి చెన్నారావు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

గుడ్ ఫ్రైడే వేడుకలు

విశాలాంధ్ర-దుర్గి: మండలంలోని వివిధ చర్చిలలో క్రైస్తవులు గుడ్ ఫ్రై డే వేడుకలను భక్తి శ్రద్ధతో జరుపుకున్నారు. శ్రమల ధ్యాన కాలంలో క్రై స్తవులు మాలాధారణ ధరించి 40 రోజులు ఉపవాస ధ్యాన ప్రార్థన లు చేసిన చివరి రోజున గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు. . యేసు ప్రభువును సిలువ పై వ్రేలాడ దీసి వేదన బాధలకు గురిచేసిన సందర్భంగా, యేసు సిలువ పై ఏడు మా టలు పలికి తన ఆత్మ ను తన తండ్రికి అప్పగించారని పాస్టర్ యోహాను సందేశం ఇచ్చారు. చివరగా ముగింపు ప్రార్థన చేసి ఆశీర్వ దించారు.

బాపట్లలో గుడ్ ఫ్రైడే

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని 32వ వార్డులో గల హయ్యర్ నగర్ ఫాదర్ హయ్యర్ మెమోరియల్ లూథరన్ దేవాలయము లో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం 3 గంటల వరకు చర్చిలో యేసు క్రీస్తు శిలువపై పలికిన 7 మాటలను ధ్యానిస్తూ ప్రార్థనలు చేశారు.అనంతరం 40 రోజుల ఉపవాస దీక్షల్లో ఉండే భక్తులు దీక్ష విర మించారు. సంఘకాపరి రెవ. డాక్టర్ చింతా యేసురత్నం,చింతా రాధారత్నం ,సండేస్కూల్ డైరెక్టర్ అడే సుప్మ పి.సి.సి.మెంబర్స్ పెరికల రూత్ జెశీల్ బాబు, జోగి ఆదినారా యణ,గ్రామ పెద్ద మోటాన వెంకటస్వామి, సంఘ పెద్దలు సలగల రమేష్ బాబు,బిళ్ళా పెద్దా,అడే వంశీ,దోనేపూడి వరకుమార్, మేకల యాకోబు,పేర్ల సత్యదేవ కుమార్,సలగల బావన్న,హయ్యర్ నగర్ యూత్ కమిటీ సభ్యులు,స్త్రీల సమాజం,సండే స్కూల్ పిల్లలు,సంఘస్తులు, యూత్ అందరూ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : పెద్దవడ్లపూడిలో మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టీడీపీ నాయకులు అందజేశారు. శుక్రవారం ఆ గ్రామానికి చెందిన సాదం వెంకాయమ్మకి రూ.60 వేలు చెక్కును, మోపర్తి నాగేశ్వరావుకు రూ.37,878ల చెక్కును టీడీపీ నాయకులు అందజేశారు. సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. చెక్కులు అందజేసిన వారి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి అవాది కిరణ్ చంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ల శివరామయ్య, సీనియర్ నాయకులు మాదాల రమేష్ బాబు, జాలాది సందీప్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, మినీగా వెంకటేష్, బొర్రా శ్రీకాంత్, గడ్డిపాటి సాంబశివరావు, కంచర్ల బద్రి, షేక్ బాజీ, బుర్ర ధనరాజ్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర- మంగళగిరి : క్రీస్తు సిలువ మరణాన్ని జ్ఞాపకం చేసుకుంటూ శుక్రవారం మంగళగిరి సైమన్ మెమోరియల్ ప్రేయర్ హాల్‌లో ప్రత్యేక ప్రార్థనలు శుక్రవారం జరిగాయి. క్రీస్తు మరణానికి ముందు పలికిన ఏడు మాటలపై ధ్యానం నిర్వహించారు. వాక్య సందేశకులుగా రెవరెండ్ జోసెఫ్ కొడమల, నేలపాటి డేవిడ్, కె.రూఫస్, ఎం.సుజాత, కె.కవిత ఉన్నారు. క్రీస్తు మార్గం ద్వారానే ప్రపంచ శాంతి వర్ధిల్లుతుందని అన్నారు.
నోట్: ఈ వార్తకు యాడం అబ్లిగేషనం ఉంది. ఫొటోతో ప్రచురించగలరు.

నేడు ఆయుర్వేద వైద్య శిబిరం



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గోరంట్లలోని అన్నపూర్ణ నగర్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం సొసైటీ నందు ఈ నెల 19 శనివారం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు 'ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం' జరగనుందని ఆయుర్వేద అండ్ కేరళ పంచకర్మ వైద్య నిపుణులు డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
ఈ శిబిరం నందు కీళ్ళ నొప్పులు, డిస్క్ సమస్యలు, సయాటిక, పక్షవాతం, మోకాళ్ళ అరుగుదల, ఆస్తమా, ఎలర్జీలు, అధిక బరువు, చర్మ వ్యాధులు, సోరియాసిస్, ఫైల్స్, ఎయిడ్స్, వెన్నుపూస సంబంధిత సమస్యలు వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు ఉచితంగా మందులు ఇవ్వబడునన్నారు. గోరంట్ల, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని పొందాలని కోరారు.

మంగళగిరి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని పట్టణంలోని మెయిన్ బజార్‌లో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా వానపల్లి బ్రహ్మనాయుడు, ప్రధాన కార్యదర్శిగా బందెల దయాకర్, కోశాధికారిగా బత్తుల సాంబశివరావు, గౌరవాధ్యక్షులుగా కూరపాటి మురళి రాజు, ఉపాధ్యక్షులుగా షేక్ సుభాని, మట్టుకొయ్య కృష్ణ, బాపనపల్లి శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నువ్వుల శ్రీహరి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.మల్లేశ్వరరావు, కార్యదర్శులుగా దొప్పలపూడి రాము, మెడకాయల మస్తాన్, మంచికలపూడి సిరిబాబు, సహాయ కార్యదర్శులుగా చదలవాడ సాయి చంద్, నాయుడు నాగరాజు, గండికోట దుర్గారావులను ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా శిరందాసు విజయ భాస్కర్, విదేల సాయి శ్రీనివాస్, కె.అభిరామ్ కృష్ణారెడ్డి, ఎం.శివనాగిరెడ్డి, బత్తెన శ్రీనివాసరావు, ఆరేపల్లి రాజు, వేముల రాంబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, మద్దెల కిషోర్, ఉద్దంటి రమేష్, పి.రమేష్, కె.వెంకటేష్, శివరాత్రి శ్రీనివాసరావు, బండారు సాంబ, సాయి కృష్ణ, చిన్ని కాజాలను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా కొలికిపూడి రూఫస్, శిరందాసు నాగార్జున, త్రిపురమల్లు సతీష్, ఎన్వి శివన్నారాయణ, గోరంట్ల లక్ష్మీనారాయణ, శిరందాసు శ్రీనివాసరావు, ఈపూరి రాజారత్నం, ఐ.వెంకటేశ్వరరెడ్డి, అన్నవరపు ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

జర్నలిస్టు సమస్యలపై ఐక్యంగా ముందుకు: మంగళగిరిలో దీర్ఘకాలంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న



సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులం దరినీ ఏకతాటిపైకి నడిపించి ఐక్యంగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన మంగళగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వానపల్లి బ్రహ్మనాయుడు, ప్రధాన కార్యదర్శి బందెల దయాకర్‌లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. ఇందులో ప్రధానంగా ఇళ్ల స్థలాల సాధన, హెల్త్ ఇన్సూరెన్స్, జర్నలిస్ట్ పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ, ప్రమాద బీమా వంటి తదితర ప్రయోజనాలను పొందేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులు ఇబ్బందుల్లో ఉంటే సహాయం అందించేందుకు ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. మరికొద్ది రోజుల్లో ఐటీ విద్యా శాఖల మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్‌ను నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఆధ్వర్యంలో జర్నలిస్టులు అందరూ మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతుందని తెలిపారు.

రూ.కోటి చెల్లించి భూ సమీకరణకు వెళ్లాలి

విశాలాంధ్ర-తాడికొండ : అమరావతి రాజధాని అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడతగా భూ సమీకరణకు వెళుతుందని అయితే రైతుకు ఎకరాకు రూ.కోటి చెల్లించి భూ సమీకరణకు వెళ్లాలని ఆంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు. నిడుముక్కల గ్రామంలోని తన స్వగృహంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర ప్రజలకు రాజధాని అవసరం ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రైతుల వద్ద నుంచి 36 వేల ఎకరాలను భూ సమీకరణ కింద తీసుకొందని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. తిరిగి 2024లో అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ మరల భూ సమీకరణకు సిద్ధమైందని అన్నారు. ప్రభుత్వ అసమర్ధ నిర్ణయాల వల్ల భూమిని నమ్ముకొని ఉన్న రైతు నష్టపోతున్నాడని వాపోయారు. రైతు భూమిని అద్దం పెట్టుకొని ప్రభుత్వం వ్యాపారం చేస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. గ్రామాలలో రైతులతో సమావేశం నిర్వహించి వారి అదృష్టం మేరకు భూ సమీకరణకు వెళ్లాలని లేకుంటే ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితి వస్తుందని విమర్శించారు. ఏఆర్ఎస్ పార్టీ రైతులు పక్షాన పోరాడుతుందని స్పష్టంచేశారు.

డీఎస్సీ పరీక్షకు ఉచిత అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పోటీ పరీక్షలకు నాలుగున్నర దశాబ్దాల అనుభవం గడించిన కాంపిటీషన్ సక్సెస్ కాలేజ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భర్తీ చేయబోతున్న 16,347 ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి 'డీఎస్సీ పరీక్ష' ప్రిపరేషన్ అభ్యర్థులకు ఉచిత అవగాహన సదస్సు ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ టి.ఎస్.రామన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక బ్రాడీపేట 2/11లో గల కాంపిటీషన్ సక్సెస్ కాలేజ సమావేశ మందిరంలో జరిగే ఈ అవగాహన సదస్సులో మాజీ శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు ముఖ్య అతిథిగా, ముఖ్యవక్తగా పాల్గొని సిలబస్, ప్రిపరేషన్, మొదలు అంశాలపై టిప్స్ అందిస్తూ అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావుతో పాటు నిష్ణాతులైన అధ్యాపక బృందం కోటేశ్వరరావు, వెంకట్, సురేష్ తదితరులు పాల్గొంటారన్నారు.

చార్లీచాప్లిన్ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ అద్భుతాలలో చార్లీచాప్లిన్ ప్రసిద్ధి చెందారని ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ వివి రామ్‌కుమార్ అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో హాస్యవల్లరి బృంద సభ్యుల ఆధ్వర్యంలో చార్లీచాప్లిన్ జయంతి సందర్భంగా 'చార్లీచాప్లిన్ సినిమాలు-మానవతావాదం'అన్న అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చార్లీచాప్లిన్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ వివి రామ్‌కుమార్ మాట్లాడుతూ చార్లీచాప్లిన్ ఒక మేధాయుతమైన దృశ్యమాధ్యమని, అతను విభిన్నమైన కళాకారుడన్నారు. అనేక కళల్లో నిష్ణాతుడైన ఒక ప్రసిద్ధ బహురూపి అని కొనియాడారు. అమాయకుడిలా తెరమీద కనిపించే చార్లీచాప్లిన్ ఒక విదూషకునిగా, రచయితగా, గాయకుడని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎల్ ప్రసాద్, వివి రావులు పాల్గొన్నారు.

ముట్టడి నాటకం ఆవిష్కరణ

విశాలాంధ్ర-తెనాలి : ప్రజా ప్రశంసలనందుకున్న ముట్టడి పి.ప్రకాష్ రచించిన విప్లవాత్మక నాటకం ముట్టడి పుస్తకాన్ని ప్రముఖ కమ్యూనిస్టు పార్టీ నాయకులు (లిబరేషన్) ఎం.పి. రాందేవ్ ఆవిష్కరించారు. తెనాలి నందులపేట సీనియర్ సిటిజన్స్ హాలులో ఆవిష్కరణ సభ జరిగింది. సభకు పట్టణ రంగస్థల కళాకారుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు గరికపాటి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఆవిష్కరణ చేసిన రాందేవ్ మాట్లాడుతూ తరతరాలుగా దోపిడి వ్యవస్థలో నలిగిపోయిన పేదల బాధల గాధలను నాటకంలో మలచి వాటి పరిష్కారం కోసం ప్రజలు ముట్టడించాలని తద్వారా విముక్తి ప్రజలు పొందుతారనే ఇతివృత్తంతో రాసిన నాటకం ముట్టడి అన్నారు. నాటకం ముద్రణ కాకముందే వందలాది ప్రదర్శనలకు నోచుకొని ప్రజల్లో మార్పు తెచ్చిందన్నారు. సినీ నిర్మాత, దర్శకులు దిలీప్ రాజా నాటకంలోని సంభాషణలు చెప్పి నాటకం గొప్పతనాన్ని చాటిచెప్పారు. రచయిత ప్రకాష్ తన నాటకాలను రచించి పరిషత్తుల్లో బహుమతులు అందుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కందుకూరి వీరేశలింగం పంతులు అవార్డును కూడా ఆయన పొందారని చెప్పారు. నటుడు, దర్శకుడు కనపర్తి బాబూరావు వివిధ పాత్రల స్వభావాన్ని చాటిచెప్పారు. రచయిత ప్రకాష్ నాటక రచనల ఆవశ్యకతను వివరించారు. సభలో ఇస్కఫ్ నాయకులు కనపర్తి అబ్రహం లింకన్, బెనహర్, ఆంధ్ర ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

విశాలాంధ్ర-తాడికొండ : క్రైస్తవుల పర్వదినం గుడ్ ఫ్రైడే భక్తిశ్రద్ధలతో జరిగింది. క్రైస్తవులు ఉపవాస ప్రార్ధనలు చేశారు. ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు గురించి ప్రసంగించారు. తెలుగు బాప్టిస్ట్ చర్చ్, లూథరన్ చర్చ్, ఆర్సీఎం, హోసన్న మందిర్, బిలీవర్స్ చర్చిలలో ఉపవాస ప్రార్థనలు జరిగాయి. పాపుల కోసం ఏసుక్రీస్తు సిలువలో మరణించారని తెలిపారు.

నాటక రంగ సంచలనం బళ్ళారి రాఘవ

విశాలాంధ్ర-తెనాలి : వినోదమే ప్రేక్షకుల్ని వెదుక్కుంటూ ఇంటికి వచ్చి పలకరిస్తున్న రోజుల్లో రంగులు తప్ప పొంగులు లేని రంగస్థలం తనే ప్రేక్షకుల్ని స్టేజి (వేదిక) వరకు రప్పించేందుకు జరిగిన అసమానమైన కృషిలో బళ్ళారి రాఘవ కీలకపాత్ర పోషించారని ఇస్కఫ్ నాయకులు శ్రీదేవి చెప్పారు. గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో అభ్యుదయ కళాసమితి, తెనాలి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన బళ్ళారి రాఘవ వర్ధంతి సభలో ఆమె నివాళులర్పించారు. సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ఆధునిక నాటక రంగానికి సంపూర్ణత్వాన్ని ఆపాదించి స్వీయప్రతిభా విశేషాలతో ఒక ప్రజ్వలమైన వెలుగు ప్రసాదించిన మహానటుడు బళ్ళారి రాఘవ అన్నారు. రాఘవ పేరు చెప్పగానే నాటక రంగంలో ప్రవేశమున్న ఎవరికైనా తెలుగు నాటక రంగం పూర్వవైభవం స్ఫురణకు రాక తప్పదన్నారు. తెలుగు రంగస్థలానికి కొత్తకళలు ప్రవేశపెట్టి కీర్తి తోరణాలు సంతరించి పెట్టారన్నారు. బళ్ళారి రాఘవ తెలుగు నాటక రంగానికి పెద్దబాలశిక్ష అన్నారు. బళ్ళారి రాఘవ తెలుగు నాటక రంగంలోనే కాక విదేశాలలో ఆంగ్ల నాటకాలలో కూడా నటించి భారతదేశానికే పేరు ప్రతిష్ఠలు తెచ్చారని చెప్పారు. షేక్స్పియర్ సృష్టించిన ఒథెల్లో, హామ్లెట్, షైలాక్ వంటి పాత్రలను పోషించి ఆంగ్లేయుల ప్రశంసలు, అవార్డులు అందుకున్న మహోన్నత నటుడన్నారు. ప్రఖ్యాత నాటకకర్త బెనార్డ్‌షా నాటకాన్ని చూసి ప్రశంసించారని చెప్పారు. నిర్వాహకుడు వెనిగళ్ళ ప్రసాద్ (శివాజీ ప్రెస్) మాట్లాడుతూ రాఘవ గొప్ప రచయిత, విమర్శకుడు అన్నారు. బళ్ళారి రాఘవ నాటకాన్ని మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్‌లు చూసి ప్రశంసించడం గొప్పతనంగా పేర్కొన్నారు. ఆంధ్రనాటక రంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళిన మహానటుడు బళ్ళారి రాఘవ అని చెప్పారు. బళ్ళారి రాఘవ కృషిని వారు జాతికందించిన ఫలాలను నేటి తరానికి విశదంగా తెలియజేయాల్సిన అవసరం వుందన్నారు. పిల్లల పాఠ్యపుస్తకాలలో రాఘవ చరిత్రను చేర్చాలన్నారు. పాఠశాల పిల్లలు తప్పక చదవాల్సిన అంశాలుగా ఇలాంటి మహనీయుల విశేష సేవలు చేర్చాలని పోరాడిన రాఘవ 1946 ఏప్రిల్ 16న పరమపదించారని అన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో కళాకారులు, సాహితీ పరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

బల్లికురవ వల్లపల్లిలో శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర - అద్దంకి : కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసినటువంటి వక్ఫ్ బిల్లు సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని,ఈ చట్టం చేయడం ద్వారా ముస్లింల ధార్మిక విషయాల్లో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటున్నట్టు ఉంటుందని,లౌకిక రాజ్యాంగ పరిరక్షణకు అందరూ తోడ్పడాలని ,ఆర్ఎస్ఎస్ భావజాలంతో మతోన్మాదాన్ని సృష్టించి భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసే ప్రక్రియ మోడీ ప్రభుత్వం చేపట్టిందని ఇందుకు తార్కానమే వక్ఫ్ బిల్లు సవరణ చట్టమని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మొహిద్దిన్ భాష (రెడ్ బాష) అన్నారు.బల్లికురవ మండలంలోని వల్లాపల్లి గ్రామంలో ముస్లిములపై నల్ల చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని గ్రామంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో మొహిద్దిన్ భాష పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రాజ్యాంగంలోని శ్రామిక,కార్మిక,రైతు, పేద, బడుగు బలహీన వర్గాల అనుకూల చట్టాలను నిర్వీర్యం చేసే క్రమంలో భాగంగా రైతు వ్యతిరేక విధానాలతో కూడిన మూడు నల్ల చట్టాలను తీసుకురావటం జరిగిందన్నారు. గతంలో ఎన్ఆర్సి పేరుతో హిందూయేతరులను ఈ దేశం నుంచి పాంద్రోలటం కోసం ప్రయత్నం చేయటం, ముస్లిం ధార్మిక సంస్థకు చెందిన వక్ఫ్ ఆస్తులను మసీదులు ఈద్గాలు,పీర్ల చావిళ్లు ఖబరస్థాన్లు వాటికి సంబంధించిన భూములు కాంప్లెక్సులు, కార్పొరేట్ వ్యక్తులకు బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నమే ఈ వక్ఫ్ సవరణ చట్టం అన్నారు. ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ ఆస్తుల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవటమే కాక అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నించటం ముస్లిమేతరులను కమిటీలో తీసుకోవ డం ఇది ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. లౌకిక,ప్రజాస్వామ్యవాదులు మత స్వేచ్ఛను కాపా డేందుకు అన్ని మతాల సమానత్వాన్ని కాపాడేందుకు ముస్లింలందరూ కలిసికట్టుగా ఉండి మేధా వులు, అన్ని వర్గాల ప్రజలను కలుపు కొని పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముస్లిం పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా కనగాల జన్మదినోత్సవం

విశాలాంధ్ర-కొల్లూరు : టీడీపీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, కొల్లూరు మాజీ ఎంపీపీ కనగాల మధుసూదన్ ప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం కొల్లూరులో ఘనంగా నిర్వహించారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కొల్లూరు బస్టాండ్ సెంటర్లో తొలుత కనగాల పుట్టిన రోజును పునస్కరించుకొని చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కనగాల పుట్టినరోజు కేక్‌ను టీడీపీ నాయకులతో కలసి కట్ చేయించారు. మండలపరిధిలోని పలు గ్రామాలలో సైతం ఆయన పుట్టినరోజును పునస్కరించుకొని కేక్‌లు కట్ చేశారు. కొల్లూరు కాకతీయ కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో ఆయన అభిమానులు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను నిర్వహించారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండల పరిధిలోని పొన్నపల్లి పంట పొలాలలో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహాన్ని కనుగొన్నట్లు ఎస్సై టి.అనిల్ కుమార్ తెలిపారు.మృతునికి 65-70 సంవత్సరాల వయసు ఉంటుందని ఎరుపు రంగు చొక్కా లుంగీ ధరించి ఉన్నాడని ఆయన అన్నారు.ఇతని గురించి వివరాలు తెలిసినవారు చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై నెంబర్ 9440900874కు తెలియజేయాలని ఆయన తెలిపారు.గ్రామ విఆర్వో విచారపు రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

తాండ్రకి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా తాండ్ర సాంబశివరావు ఎన్నికైన సందర్భంగా అంజుమన్ కమిటి అధ్యక్షులు రహీమ్ జానీ తెలిపారు.నాయకత్వ పటిమతో అందరి మన్ననలు పొందటమే కాకుండా తన మంచి మర్యాదలతో స్వతహాగా నీతి నిజాయితీతో కూడిన నాయకత్వ లక్షణాలు మెండుగా కలిగి ఉండి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం జిల్లాకే గర్వకారణం అన్నారు.బాపట్ల పట్టణంలోని విజయలక్ష్మిపురంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో కమిటీ సభ్యులు,హెల్పింగ్ హ్యాండ్స్ యువతతో కలిసి దుశ్శాలువాలుతో పూలమాలల వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా పరిసర ప్రాంతాల ప్రజల మన్ననలు పొందటమే కాకుండా ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మొదటి సారి జరిగిన ఎన్నికలలో తాండ్ర సాంబశివరావు రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడటం సంతోషదాయకం అన్నారు. ఈ సందర్భంగా రహీమ్ జానీ మాట్లాడుతూ మాజీ సైనికులలో కులమతాలకు అతీతంగా అందరి మన్ననలు పొందుతూ,ప్రజా సమస్యలపై పోరాడుతూ నమ్ముకున్న వారికి ధైర్యాన్ని భరోసాను ఇవ్వగలిగిన సామర్థ్యంతో ప్రజా సేవలో ప్రజా ప్రతినిధిగా సైతం దూసుకుపోతున్న తాండ్ర సాంబశివరావు లాంటి నీతి నిజాయితీ కలిగిన వ్యక్తి రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి శుభసూచకం అని తెలియ జేశారు. బాపట్ల పట్టణ హెల్పింగ్ హ్యాండ్స్ యువత అధ్యక్షులు నిసార్ అహ్మద్ మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలపై నే కాకుండా సామాజిక సేవలోనూ తనదైన శైలిలో దూసుకుపోతూ ప్రజా సమస్యలపై సైతం వీరోచితంగా పోరాడుతున్న సరైన నాయకుడు,ప్రజాప్రతినిధి తాండ్ర సాంబశివరావు లాంటి నాయకత్వ పటిమ కలిగిన ధైర్యశాలి అయిన ప్రజాప్రతినిధిని రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకున్న మాజీ సైనికులకు మాజీ సైనిక సంక్షేమ సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ అల్లావుద్దీన్,అబ్దుల్ గఫూర్,సయ్యద్ బాషా,మస్తాన్ వలి,అబ్దుల్ మజీద్,అబ్దుల్ రజాక్, అబ్దుల్ సిరాజ్,నిసార్ అహ్మద్,బాజీ,కరిముల్లా, ఇసాక్ మొదలగు అంజుమన్ కమిటీ సభ్యులు హెల్పింగ్ హ్యాండ్స్ యువత,మాజీ సైనికులు పాల్గొన్నారు.

నేతన్నల హామీలు వెంటనే అమలు చేయాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వ్యవసాయం తరువాత అత్యధి కులు ఆధారపడి జీవిస్తున్న పరిశ్రమ చేనేత పరిశ్రమని ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం నాయకులు మర్రివాడ వెంకటరావు అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ పాలకులు మారినప్పుడల్లా కొత్త వాగ్దానాలు అమలు చేస్తామని అధికారమే పరమావధిగా హామీలు కుప్పిస్తున్నారు తప్ప అమలు చేయడంలో జాప్యం చేస్తున్నార న్నారు. పాలకులు ఇప్పటికైనా ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలన్నారు.నూలు,రంగులు వంటి ముడి సరుకులపై పన్ను రద్దు చేయాలి,చేనేత బట్టల కొనుగోలుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి, చేనేత ఉపవృత్తుల వారి అందరికీ సంవత్సరానికి రూ.36 వేల సాయం అందించాలి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును గుర్తింపు కార్డు ఉన్న కార్మికులకు వర్తింపచేసే విధి విధానాలను ప్రభుత్వం ప్రకటించాలన్నారు. చేనేతను దెబ్బతీసే టెక్స్‌టైల్ పాలసీని ప్రభుత్వాలు అమలు చేయకూడదన్నారు.చేనేత కార్మికులకు ఇచ్చే నెలసరి పెన్షన్ రూ.6000లకు పెంచాలి,చేనేత రంగానికి వార్షిక బడ్జెట్లో రూ.2000 కోట్లు కేటాయించాలి,చేనేత సొసైటీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి,చేనేత సొసైటీలకు వెంటనే ఎన్నికలు జరిపి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలన్నారు. తదితర డిమాండ్లు నెరవేరేవరకు వృత్తి రక్షణ కోసం చేనేత కార్మికులంతా ఆందోళన సమాయత్తం కావాలని సంఘ సభ్యులు పిలుపునిచ్చారు. కౌతవరపు వెంకటరమణ. ఓరుగంటి వీరప్రసాద్, కే రామకృష్ణలు పాల్గొన్నారు.

ఉర్దూలో ప్రతిభ చాటిన రేపల్లె విద్యార్థులు

విశాలాంధ్ర - రేపల్లె : ఈ ఏడాది మార్చిలో జరిగిన సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో వివిధ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు 10 మంది ఉర్దూలో 100కు 99 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందన కార్యక్రమం జరిగింది. అభినందన సభలో స్థానిక అహ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సెక్రెటరీ సయ్యద్ తాహేర్ అహ్మద్ మాట్లాడుతూ సెకండ్ లాంగ్వేజ్ తీసుకొని చదువుతూ ఉర్దూలో ప్రతిభ చాటి స్టేట్ ఫస్ట్ వచ్చిన 10 మంది విద్యార్థులను అభినందించారు.100కు 99 మార్కులు సాధించిన విద్యార్థులు రుమాన కౌసర్,మస్తానీ,కరిష్మా,సాదియా,ఆశా,రిహాన, కమల్,ఆయేషా,నూర్జహాన్, సాధికా,తహజీయం,రేష్మ సానియా సుల్తానా,ఫరీదా, సమీనాలను అభినందించారు. పలు విద్యాసంస్థల అధ్యాపకులు అక్బర్‌ను సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. షేక్ ఖాజా మొహిద్దిన్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ,బీసీ మైనార్టీ సమైక్య రేపల్లె తాలూకా ప్రధాన కార్యదర్శి రేపల్లె ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాచాబత్తుని శ్రీనివాసరావు,ఉర్దూ ఉపాధ్యాయుడు అక్బర్ పాల్గొన్నారు.

మల్లెలవారిపాలెంలో శిలువ యాత్ర

విశాలాంధ్ర - కర్లపాలెం : సర్వమానవాళి విమోచనకు ప్రభువైన క్రీస్తు శిలువను మోసి,ప్రాణాలు అర్పించిన రోజును గుడ్ ఫ్రైడేగా క్రైస్తవులు శుక్రవారం జరుపుకున్నారు.దీంతో చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి.ఈ సందర్భంగా ప్రత్యేక పాటలు పాడి, ప్రార్థనలు నిర్వహించారు.40 రోజులుగా చేపట్టిన ఉపవాస దీక్షలను విరమించారు. మండల పరిధిలోని పేరలి గ్రామంలోని మల్లెలవారిపాలెంలో ఏసు ప్రభు వేషదారణలో మల్లెల శోభన్ బాబు శిలువ యాత్ర సాగింది. క్రీస్తు శిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానించారు.భుజంపై శిలువను ధరించి,క్రీస్తు గీతాలాపన,ఆరాధన చేస్తూ గ్రామంలో శిలువ యాత్ర సాగింది.అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి,ఉపవాస దీక్షలను విరమించారు.శిలువ యాత్రలో పాస్టర్ సోమయ్య,సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ గోరెముచ్చు వీరయ్య,పేర్లి ఇమ్మనియేలు,జోగి బెనర్జీ, మేకల శ్రీను,కాగిత ఏసుబాబు,మల్లెల హరిబాబు,గేర ప్రేమ్ చందు,పెద్ద ఎత్తున మహిళలు, యువకులు,చిన్నారు, గ్రామస్థులు పాల్గొన్నారు.

21న చీరాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల 21వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని చీరాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజల సౌలభ్యం కోసం చీరాల నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లుఆయన తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

బీజేఎంసీ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వారోత్సవాలు సందర్భంగా భారతీయ జనతా మాజ్దూర్ సెల్ గుంటూరు జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ అధ్యర్యంలో తాడేపల్లి కృష్ణ కెనాల్ రైల్వే స్టేషన్ గేట్ దగ్గర ప్యారి కంపెనీ కాలనీలో అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా మాజ్దూర్ సెల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలీఫా తుల్లా బాషా పాల్గొని పనిచేసిన పూర్వ కార్మికులకు అల్పాఆహారాన్ని అందించారు. భారతీయ జనతా మాజ్దూర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాజా అలి, పాల్గొన్నారు.